www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 28 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

మతతత్వ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి

02

# వైన్ షాపుపై చర్యలు ఉంటాయా?

నినాదం" దినపత్రిక కథనానికి స్పందించిన ఎక్సైజ్ ఉన్నతాధికారులు




తొర్రూరు మార్చి 27 (నినాదం న్యూస్): బుధవారం "నినాదం" దినపత్రికలో సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకున్న తొర్రూరు ఎక్సైజ్ అధికారి అనే విషయం పై ప్రచురితమైన కథనానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చి మంగళవారం రాత్రి చాటుమాటుగా మద్యం తరలించిన ఎక్సైజ్ అధికారి, ఓ ఆటోలో పట్టణ కేంద్రంలోని వైన్ షాపుకు తరలించిన ఆటో డ్రైవర్ ను విచారణ చేశారు. బుధవారం రాత్రి 7:00 సమయం అవుతున్నప్పటికీ విచారణ పూర్తి కాకపోవడంతో "నినాదం" దినపత్రిక ప్రతినిధి విచారణ చేయడానికి వచ్చిన ఉమ్మడి వరంగల్ ఎక్సైజ్ ఉన్నతాధికారిని మీ పేరు హోదా అని అడగగా పేరు కూడా చెప్పకపోవడంతో అవకతవకలు చేసిన ఎక్సైజ్ అధికారిపై జరిగిన విచారణ నిష్పక్షపాతంగా జరిగేనా...? లేక తూతూ మంత్రంగా జరిగేనా...? అనే అనుమానాలు కలుగుతున్నాయి.

- ఓ వైన్స్‌కు మద్యం అమ్ముకున్న ఎక్సైజ్ అధికారి, మద్యం తరలించిన ఆటో వ్యక్తిని విచారణ.
- చాటుమాటుగా మద్యం అమ్మిన అధికారి వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిగేనా.?
- తొర్రూరు ఎక్సైజ్ అధికారి, మద్యం తీసుకున్న వైన్ షాపుపై చర్యలు ఉంటాయా...?
- విచారణకు వచ్చిన అధికారులు తమ హోదా పేరు కూడా చెప్పలేని పరిస్థితి.
- మద్యాన్ని ఆటోలో తరలించిన వ్యక్తి గణేష్ వైన్స్ లో మద్యం ఇచ్చినట్లు సమాచారం.

02



కొత్తకొండ బంకులో ...

## రంగు మారిన పెట్రోల్

నీళ్లు కలిసాయని వినియోగదారుని ఆరోపణ

పెట్రోలు డెన్సిటి ప్రామాణికమని యజమాని సంజాయిషి

06

భీమదేవరపల్లి, మార్చి27 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని వీరభద్ర ఫిల్లింగ్ స్టేషన్ వద్ద బుధవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఫిల్లింగ్ స్టేషన్ లో మధ్యాహ్నం ఓ యువకుడు తన స్కూటీలో పెట్రోల్ కొట్టించుకొని కొంత దూరం వెళ్ళగా స్కూటీ సమస్య తలెత్తిందని ఆరోపించారు. అది పెట్రోల్ వలనే జరిగిందంటూ తిరిగి వచ్చి పెట్రోల్ పంపు లో పనిచేస్తున్న వారిని ప్రశ్నించారు. పెట్రోల్ నీళ్లు కలవడంతోనే బండి ఆగిపోతుందని నిర్వహకుల ఎదుట వాపోయారు.





## తల్లాడలో కలెక్టర్ గౌతమ్ పర్యటన

05

సత్తుపల్లి, మార్చి 27 (నినాదం న్యూస్): పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మల్సూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్, ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## రూ. 4.30 లక్షలు పట్టివేత





ఆళ్లపల్లి మార్చి 27 నినాదం న్యూస్: ఆళ్లపల్లి మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు అయిన ఇద్దరు రైతులు ఖమ్మం మిర్చి మార్కెట్లో వారు పండించిన మిర్చి పంటను అమ్ముకుని మొత్తం నగదు రూ.4 లక్షల 30 వేలు తీసుకుని వస్తుండగా మార్గమధ్యంలో పార్లమెంటు ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలక్షన్ కోడ్ భాగంగా ఇల్లందు దగ్గర రొంపేడు చెక్పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు.

## నారాయణరెడ్డికు కన్నీటి వీడ్కోలు



మహేశ్వరం, మార్చి 27 (నినాదం న్యూస్): కడ్తాల్ మండలం గ్రామానికి చెందిన ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి పిత్ర యోగం నారాయ ణరెడ్డి (78) కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టి పి సి సి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, భీచ్యనాయక్, బీక్య నాయక్ లు కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించరు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ కార్యదర్శిగా ఎన్నికైన మందా వెంకటేశ్వర్లు.

కోదాద,మార్చి 27(నినాదం న్యూస్): కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలలో గ్రంధాలయ కార్యదర్శిగా పోటీ చేసిన మందా వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు ప్రధాన ఎన్నికల అధికారి వేజెల్ల రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీ పాషా , సహాయ ఎన్నికల అధికారి మల్లికార్జున్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రంధాలయ కార్యదర్శిగా పోటీ చేస్తున్న షేక్ కరీముల్ల పోటీ నుండి తప్పుకున్నట్లు డిక్లరేషన్ ఇవ్వడం మందా వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు వారు తెలిపారు. గతంలో ప్రకటించిన విధంగా గ్రంధాలయ కార్యదర్శి పదవికి గురువారం ఎన్నిక నిర్వహించడం లేదని వారు తెలిపారు.

## ఉరి వేసుకొని వృద్ధుడి ఆత్మహత్య



కాటారం, మార్చి 27 నినాదం న్యూస్ : కాటారం మండలం ఓడిపిల వంచలో పొన్న వెంకటస్వామి (70) అనే వృద్ధుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది.

# మతతత్వ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**
**సిఐటియు జిల్లా అధ్యక్షునిగా బందు సాయిలు ఎన్నిక**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 27 నినాదం న్యూస్ : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సి ఐ టి యు జిల్లా కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కార్మిక సంఘాలతో జిల్లా విస్తృతస్థాయి సమావేశం కంపెటా రాజన్న అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలడుగు భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అనుసరిస్తున్న మతతత్వ నిరంకుశ కార్పొరేట్ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో రైతులకు కనీసం మద్దతు ధర ప్రకటించలేదని ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వకుండా బడా పారిశ్రామికవేత్తల కొరకు ప్రజాస్వామ్యాన్ని పణంగా పెట్టి అంబానీ ఆదాని వ్యాపారవేత్తలకు ప్రజాధనాన్ని వినియోగిస్తున్నారని రాష్ట్రానికి రావలసిన జీఎస్టీ నిధులను పక్కదారి పట్టిస్తున్నారని గడచిన పది సంవత్సరాలలో పెరిగిన నిత్యవసర సరుకుల ధరల వల్ల పేద మధ్యతరగతి వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆదాయం తక్కువ వినియోగ ఖర్చులు ఎక్కువ అయ్యాయని కార్మికులు కర్షకులు రైతులు ఢిల్లీ కేంద్రంగా రైతుల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా చేపడుతున్న రైతులపై బాష్ప వాయువులు ప్రయోగిస్తూ రైతుల మరణాలకు కారణమైన బిజెపి పార్టీ కి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఉన్నటువంటి మున్సిపాలిటీ కార్మికులకు ఒకే రకమైన వేతనాలు అమలు కావడం లేదని పొరుగు రాష్ట్రాల లో 21,000 అమలవుతున్న తెలంగాణలో మాత్రం 16000 వేతనం అమలు చేస్తున్నారని మోదీ చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే విధంగా ఉందని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నామమాత్రముగా కంటి తుడుపు చర్యలుగా చేస్తున్నారని గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదని పథకాల అమలులో తెల్ల రేషన్ కార్డులే ప్రాధన్యతా ఇవ్వడం సరికాదని రేషన్ కార్డులు మంజూరు చేసిన తర్వాత పథకాలు అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం 116 కార్మిక సంఘాలకు కలిసే అవకాశం కూడా ఇవ్వడం లేదని బడా పారిశ్రామికవేత్తలకు ఫార్మా సంఘానికి మాత్రం పెద్దపీట వేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాడు ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి నీ మంత్రులను ప్రగతిభవన్లో కలిసే అవకాశాలు కల్పిస్తామని చెప్పి కార్మిక సంఘాల తో మాట్లాడే అవకాశం కల్పించలేదంటూ మండిపడ్డారు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలు కార్మికులు రైతులు కర్షకులు ఉద్యోగులు మేధావి వర్గం వారు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. అనంతరం టి యు టీవీ కార్మికుల సమస్యలు ను వెలికి తీసే టి యు టీవీ ఛానల్ ను ఆవిష్కరించి సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులుగా బందు సాయిలు, ఉపాధ్యక్షులుగా కంపేటి రాజయ్య, జయప్రద, రాజబాబు, కార్యదర్శిగా చెన్నూరి రమేష్ , సహాయ కార్యదర్శులుగా ఆకుదారి రమేష్, అడప సంతోష్,కోశాధికారిగా కొండ లక్ష్మి, 23 మందిని జిల్లా కమిటీ లోకి తీసుకోవడం జరిగింది. కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రకటించారు. కార్యక్రమంలో సిఐటియు సిఐటియు రాష్ట్ర నాయకులు జె వెంకటేష్ సీఐటీయూ,జిల్లా అధ్యక్షులు బందు సాయిలు సిఐటియు జిల్లా కార్యదర్శి చెన్నూరు రమేష్ సిఐటియు జిల్లా నాయకులు కంపేట రాజన్న,వెలిశెట్టి రాజన్న,పొలం రాజేందర్,ఆకుదారి రమేష్ వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్టీసీ అంగన్వాడి ఆశ విద్యుత్తు మున్సిపాలిటీ హమాలి భవన నిర్మాణ సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాపుపై చర్యలు ఉంటాయా...?

**నినాదం దినపత్రిక కథనానికి స్పందించిన ఎక్సైజ్ ఉన్నతాధికారులు.**

- **ఓ వైన్స్‌కు మద్యం అమ్ముకున్న ఎక్సైజ్ అధికారి, మద్యం తరలించిన ఆటో వ్యక్తిని విచారణ.**
- **చాటుమాటుగా మద్యం అమ్మిన అధికారి వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిగేనా.?**
- **తొర్రూరు ఎక్సైజ్ అధికారి, మద్యం తీసుకున్న వైన్ షాపుపై చర్యలు ఉంటాయా...?**
- **విచారణకు వచ్చిన అధికారులు తమ హోదా పేరు కూడా చెప్పలేని పరిస్థితి.**
- **మద్యాన్ని ఆటోలో తరలించిన వ్యక్తి గణేష్ వైన్స్ లో మద్యం ఇచ్చినట్లు సమాచారం.**







తొర్రూరు మార్చి 27 (నినాదం న్యూస్): బుధవారం “నినాదం” దినపత్రికలో సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకున్న తొర్రూరు ఎక్సైజ్ అధికారి అనే విషయం పై ప్రచురితమైన కథనానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చి మంగళవారం రాత్రి చాటుమాటుగా మద్యం తరలించిన ఎక్సైజ్ అధికారి, ఓ ఆటోలో పట్టణ కేంద్రంలోని వైన్ షాపుకు తరలించిన ఆటో డ్రైవర్ ను విచారణ చేశారు. బుధవారం రాత్రి 7:00 సమయం అవుతున్నప్పటికీ విచారణ పూర్తి కాకపోవడంతో “నినాదం” దినపత్రిక ప్రతినిధి విచారణ చేయడానికి వచ్చిన ఉమ్మడి వరంగల్ ఎక్సైజ్ ఉన్నతాధికారిని మీ పేరు హోదా అని అడగగా పేరు కూడా చెప్పకపోవడంతో అవకతవకలు చేసిన ఎక్సైజ్ అధికారిపై జరిగిన విచారణ నిష్పక్షపాతంగా జరిగేనా...? లేక తూతూ మంత్రంగా జరిగేనా...? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎంతటి వారైనా అక్రమాలకు పాల్పడిన వారిని సహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తొర్రూర్ పట్టణ కేంద్రంలోని పలు పార్టీల నాయకులు మేధావులు యువకులు ప్రజలు కోరుకుంటున్నారు.

**విచారణ సమయంలో కూడా ఫోన్ మాట్లాడుతుండడంతో పలు అనుమానాలు**

నినాదం దినపత్రికలో తొర్రూరు ఎక్సైజ్ ఉన్నతాధికారి సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకున్నదని ప్రచురితమైన కథనానికి స్పందించి జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చి... విచారణ ఎదుర్కొంటున్న తొర్రూరు ఎక్సైజ్ అధికారి విచారణ జరుగుతున్న సమయంలో పలుమార్లు బయటికి వచ్చి ఫోన్ మాట్లాడుతున్న సందర్భాన్ని బట్టి చూస్తే విచారణ నిష్పక్షపాతగా జరిగేనా...? అనే అనుమానాలకు తావిస్తోంది.

**అమ్మింది నిజం... విచారణ నిష్పక్షపాతంగా జరిపి చర్యలు తీసుకోవాలి**

మద్యాన్ని చాటుమాటుగా తొర్రూరు ఎక్సైజ్ అధికారి పట్టణ కేంద్రంలోని ఓ వైన్ షాపుకు అమ్ముకున్నది నిజం... ఆధారాలు ఉన్నది నిజం... మద్యాన్ని ఆటోలో తీసుకెళ్తూ పట్టణ కేంద్రంలోని ఓ షాపు దగ్గరికి వెళితే అక్కడ తీసుకోమని మాకు దీనికి ఏ సంబంధం లేదని చెబితే.. బస్ డిపో కు సమీపాన ఉన్న మరో వైన్ షాపుకు వెళ్లి ఇచ్చిన మాట వాస్తవమని విచారణలో ఎక్సైజ్ ఉన్నత అధికారులకు తెలిపినట్లు సమాచారం. అదే నిజమైతే అమ్ముకున్న ఎక్సైజ్ అధికారి మరియు మద్యాన్ని తీసుకున్న వైన్ షాపును సీజ్ చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా గుంటి పిచ్చయ్యకు సన్మానం

**మునగాల,మార్చి 27 (నినాదం న్యూస్)** :ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు గుంటి పిచ్చయ్య ను నరసింహపురం గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ బుధవారం ఘనంగా శాలవా, పూలమాలతో సన్మానించి మేమంటో బహూకరించారు. ఈ సందర్భంగా వేమూరి మాట్లాడుతూ...నరసింహపురం గ్రామంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం(మార్చి 27) సందర్భంగా ప్రభుత్వ విద్యుత్, లిమ్కా బుక్ అవార్డు గ్రహీత, ప్రముఖ రంగస్థల కళాకారుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య ను సన్మానించడం సంతోషకర విషయమని, సకల కళల సమాహారం నాటకం అని, అటువంటి నాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. నేటి సాంకేతిక యుగంలో పౌరాణిక నాటకరంగ బలోపేతానికి గుంటి పిచ్చయ్య చేస్తున్న కృషి అభినందనీయమని,ఒకపక్క ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగిగా (లైన్ ఇన్స్పెక్టర్ )విదులు



నిర్వహిస్తూ, నటనపై మక్కువతో ఎన్నో వందల నాటక ప్రదర్శనలు చేసి. ఎన్నో అవార్డులను సొంతం చేసుకొన్న గుంటి పిచ్చయ్య నిజంగా రంగస్థల కళామతల్లికి ముద్దుబిడ్డ అని,అలాగే ప్రస్తుతం సమాజంలో రంగస్థల కళాకారులకు సరైన గుర్తింపు లేకపోవడం బాధాకరమని, పలు అంశాలలో,వివిధ సందర్భాలలో అంటరానితనం, కుల వివక్ష,సామాజిక రుగ్మతలపై మలిదశ తెలంగాణ ఉద్యమం, కరోనా లాంటి విపత్కర సమయాలలో తమ నటనలతో అలరించి సందేశాత్మకమైన సందేశాలు అందించి ప్రజలను జాగ్రుతపరిచారని తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి సకల జనులను కార్మోకులను చేయడంలో వివిద రూపాలలో వివిధ సందర్భాలలో సందర్భానుసారంగా, వివిధ వేష ధారణలతో తెలంగాణ జాతిని జాగృతం చేస్తున్న కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి.... అంతరించిపోతున్న రంగస్థల కళాకారులకు ఒక ప్రత్యేక గుర్తింపుని ఇచ్చే విధంగా ప్రోత్సహించి వారికి ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి. నటనని నమ్ముకొని దుర్భర జీవితం సాగిస్తున్న పేద కళాకారులకు ఆపన్న హస్తం అందించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా అనేక రూపాలలో నాటకాన్ని ప్రోత్సహించడం, ప్రజలకు నాటకం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించి వారి ద్వారా నాటకరంగాన్ని అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ సైదులు,బుద్ధి సురేష్, కారంగుల ఉపేందర్,బారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్






**మహేశ్వరం, మార్చి 27(నినాదం న్యూస్):** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తిలక్ నగర్ నికి చెందిన సీనియర్ నాయకులు రామావత్ మీనా శంకర్ నాయక్ కుమార్తె, మహబూబాబాద్ జిల్లా గ్రామానికి చెందిన బానోత్ పద్మ రావుజీ నాయక్ కుమారుడు, డాక్టర్ ప్రీతి – డాక్టర్ అఖిల్ వివాహానికి బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని ప్రధాన రహదారి పై కెసిఆర్ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా వివాహవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, ఎంఈఓ సర్దార్ నాయక్, రామావత్ రూప్ సింగ్ నాయక్, రామావత్ బేబీ థావుర్య నాయక్, రామావత్ శారద థావుర్య నాయక్, మూడవత్ టిక్యానాయక్, రామావత్ పాండ్యా నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, కార్యకర్తలు స్థానిక నాయకులతో కలిసి స్నేహ బంధువుల, మిత్రులతో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.

# కళ్యాణ బ్రహ్మోత్సవంలో ఘనంగా చక్రస్నానం..

**కోదాడ,మార్చి 27(నినాదం న్యూస్)** :కోదాడ మండలం,తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుదర్శన నారసింహ హోమం, స్వామి వారి మూలమంత్ర హోమాలు, మహా పూర్ణాహుతి ,చక్రస్నానం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.

దేవాలయ ధర్మకర్తలు భక్తులు అధిక సంఖ్యలో చక్రస్నానంలో పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు విష్ణు వర్ధనాచార్య, రామకృష్ణ ఆచార్య, రాకేష్ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి.
శనివారం జరిగే పవళింపు– ఊంజలిసేవతో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నాయన దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ఉత్సవాలు విజయవంతం



చేయడానికి సహకరించిన దాతలకు, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల యాదా వేంకటేశ్వర్లు, సురేష్ దేవాలయ కమిటీ సభ్యులు హనుమంతరావు, సింగరయ్య, ఏడుకొండలు, ఉపేందర్, గోపిరెడ్డి, ఎర్రయ్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

**కోదాడ,మార్చి 27 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం శాంతినగర్ సబ్‌స్టేషన్ పరిదిలో పారిశ్రామిక ( ఇండస్ట్రియల్) ఫీడర్ మరమ్మత్తుల కారణం గా గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యన%శీ% 12 గంటల వరకు కరెంటు సరఫర అంతరయం కలుగుతుందని అనంతగిరి విద్యుత్ ఏ ఈ కీర్తి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగ సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## వాహనాలను తనిఖీ చేసిన
# ఎస్ఐ వంశీధర్..



**కేసముద్రం మార్చి 27 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా డబ్బు మద్యం ఇతర ఓటర్లను పెట్టే విధంగా సామాగ్రి తరలింపు జరగకుండా సెంట్రల్ పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్సై వంశీధర్ బుదవారం కేసముద్రం మండలం కోరుకొండపల్లి క్రాస్ రోడ్ వద్ద మరియు ఉప్పరపల్లి రోడ్డు లో వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తనిఖీ కేంద్రం వద్ద విధుల్లో ఉండే పోలీస్ అధికారులు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, సెంట్రల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన
# మాజీ ఎంపీ వినోద్ కుమార్



**శంకరపట్నం,మార్చి 27 (నినాదం న్యూస్)::** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రానికి చెందిన గాజుల నందన్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుడి కుటుంబ సభ్యులను కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, స్థానిక జడ్పీటీసి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, హనుమంతు, రవియాదవ్, ఎంపీటీసీ కవిత–కోటి, లక్ష్మరెడ్డి, వీరస్వామి, సంజయ్, మన్సూర్, మల్హార్ రావు, శ్రీకాంత్, శ్రీను, లక్ష్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 27 నినాదం న్యూస్ :** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ సందర్భంగా లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు మాట్లాడుతూ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని మెడికల్ విటీసీ ఫ్రీగా చేయించాలని మరియు హాస్పిటల్ సాకర్యం కల్పించాలని మరియు సి ఎం పి ఎఫ్ కల్పించాలని ఎమ్మెల్యే ద్వారా సింగరేణి డైరెక్టర్(పా) గారికి మరియు సింగరేణి చేర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్(%జవీణ%) గారికి ఆదేశాలు జారీచేయాలనీ లోడింగ్ అన్లోడింగ్ .కమిటీ అధ్యక్షుడు బౌతు విజయ్ కుమార్ ఆధ్వర్యం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.

# తల్లాడలో కలెక్టర్ గౌతమ్ పర్యటన





**సత్తుపల్లి, మార్చి 27 (నినాదం న్యూస్):**
పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మల్సూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్, ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో మిట్టపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు ఎంతమంది పిల్లలకు ఇచ్చినది, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సింది అడిగి తెలుసుకున్నారు. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాల్సిన ప్రతి ఒక్క పిల్లవాడికి అందించాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల నమోదు పెరిగేలా ప్రణాళికాబద్ద కార్యాచరణ అమలుచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మల్సూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాలలు సందర్శించారు. పాఠశాలల్లో ఏర్పాటుచేయనున్న పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన తనిఖీ పిమ్మట, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. నమోదు తక్కువగా ఉండడంతో వచ్చే విద్యా సంవత్సరంలో నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు, ఈ దిశగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, నమ్మకం పెంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్సూర్ తాండ లోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలతో ముచ్చటించి వారిని ఉత్తేజ పరిచారు. మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మిట్టపల్లి, మల్సూర్ తాండ గ్రామాల్లో పర్యటించి, త్రాగునీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం త్రాగునీటి సరఫరా, బోర్లు, ఓపెన్ బావులు, నీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి విషయమై క్రొత్త బోర్లు, పైప్ లైన్, మోటార్ల మరమ్మతులు తదితరాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. బోరుబావులు, పాత త్రాగునీటి వనరులు పునరుద్ధరించాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, విద్యాశాఖ ఇఇ నాగశేషు, తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, ఇర్రిగేషన్ డిఇ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు ఉన్నారు.

## దళిత జర్నలిస్టుల పై దురుసుగా మాట్లాడిన జగిత్యాల ఎస్సై పై చర్యలు తీసుకోవాలి



**ఆర్మూర్, మార్చ్ 27(నినాదం న్యూస్):**
ఆర్మూర్,లోని ముగ్గురు జర్నలిస్టులను అసభ్య పదాజాలంతో దూషించి, చంపుతానని బెదిరించిన జగిత్యాల సిసిఎస్ ఎస్సై రవీందర్ శెట్టి పై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ సిపి కల్మేశ్వర్ తో పాటు అదనపు సిపి కోటేశ్వరరావుకు టియుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, జిల్లా కోశాధికారి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రమోద్, గోవింద్ రాజు, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శేఖర్, ఆర్మూర్ జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ జర్నలిస్టులు జగిత్యాల ఎస్సై పై ఫిర్యాదు చేయడానికి బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్ వెనకాల చందూరి పద్మావతి అనుమతికి విరుద్ధంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని ముగ్గురు జర్నలిస్టులు పరిశీలించి, వివరణ అడగడానికి వెళ్లగా ఇంటి నిర్మాణదారులు దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనం గురించి మున్సిపల్ కమిషనర్ రాజుకు ఫిర్యాదు చేయగా ఆయన పరిశీలించి వాస్తవమని తెలుసుకొని నోటీసులు జారీ చేశారన్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని జగిత్యాల సిసిఎస్ ఎస్సై రవీందర్ శెట్టి బూతు మాటలు తిట్టి దూషించాడని వివరించారు. అంతేకాకుండా జర్నలిస్టులను కాల్చిపడేస్తాను అని తీవ్రంగా బెదిరించాడన్నారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎస్ఐ పై కేసు నమోదు చేయడం లేదని, ఇరువర్గాలపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేస్తూ ఎస్సైని ఈ కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని సిపికి, అదనపు సిపికి వివరించారు. ఈ విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి జర్నలిస్టులను తీవ్రంగా దూషించి, చంపుతానని బెదిరించిన జగిత్యాల ఎస్ఐ రవీందర్ శెట్టిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరారు. ఇందులో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు పార్థేం సంజీవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి అజీమ్, ఆర్మూర్ జర్నలిస్టులు నరేందర్, గోలి పురుషోత్తం, గణేష్ గౌడ్, మురళి, చరణ్ గౌడ్, శ్రావణ్, మహిపాల్, రాజేందర్, ప్రసాద్, మ్యాకల దినేష్, బారడ్ గణేష్, పింజ సుదర్శన్, మహేష్, సాయి తదితరులు ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**భీమదేవరపల్లి మార్చి 27 (నినాదం న్యూస్):**
కలిసి చదువుకున్న తోటి స్నేహితుడి సోదరి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా,స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ కు చెందిన బోనగిరి తిరుపతి సోదరి పద్మ క్యాన్సర్ తో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న తిరుపతి పదో తరగతి స్నేహితులు వారి వంతు సహాయంగా రూ.11400 బుధవారం నాడు అందజేశారు. మిత్రులు బొల్లి సుమన్, బెల్లంపల్లి భాస్కర్, బొల్లంపల్లి సుకుమార్, గుల్ల చక్రపాణి ఆర్థిక సాయం అందించారు.

## రాజ్యాంగ పరిరక్షణ మన ధ్యేయం
### -అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి మార్చి 27 (నినాదం న్యూస్):**
రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ స్థాయి అంబేద్కర్ సంఘం నూతన కమిటీని మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా సిక సురేష్, ఉపాధ్యక్షుడిగా సిక కర్ణాకర్, ప్రధాన కార్యదర్శిగా సిక క్రాంతి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందులో భాగంగా మండలంలో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూములు సదానందం,అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు కొమ్ముల రవీందర్, తాడూరి చిరంజీవి, వేల్పుల రాజేష్, పులి కరుణాకర్, రేణిగుంట్ల శ్రీనాథ్, రుద్రారపు రజినీకాంత్, సిక అశోక్, సిక బాబు, పులి వెంకటరాజం, స్వామి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీగా శనిగరపు రాజు

**పరకాల మార్చి 27 (నినాదం న్యూస్) :**
నడికుడ మండలం, నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు రాజు ను వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ గా బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు,తెలంగాణ బహుజన సిద్ధాంత కర్త మంద ప్రభాకర్ నియమించడం జరిగింది .ఈసందర్భంగా శనిగరపు రాజు మాట్లాడుతూ పార్లమెంట్ బాధ్యతను స్వీకరిస్తూ రాష్ట్ర అధ్యక్షులు నామీద నమ్మకం తో పార్లమెంట్ బాధ్యతను ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలుపు దిశగా తీసుకెళ్తూ, ఈ బహుజన రాజ్యాధికార పోరాటంలో తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బహెన్ జీ కుమారీ మాయావతి నాయకత్వంలో భారత రాజ్యాంగ రక్షణ పోరాటంలో భాగస్వామ్యమవుతున్నందుకు గర్వపడుతున్నానన్నారు.తన నియామకానికి సహకరించి, వెన్నంటి ఉండి బలపరిచిన రాష్ట్ర,జిల్లా,అసెంబ్లీ నాయకులకు, ప్రతి ఒక్క కార్యకర్తకు పేరు పేరునా శనిగరపు రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోండి





**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్):** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు నిష్పక్షపాతంగా ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజల సంక్షేమమే పోలీసుల లక్ష్యమని శాంతి పత్రికలు కాపాడే విషయంలో మీకు అండగా మేము ఉంటామని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి అన్నారు. బుధవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి రామన్న పల్లె గ్రామాల్లో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి హాజరై మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే పోలీసుల లక్ష్యమని ఎన్నికలను ప్రశాంతమైన వాతావంణంలో ఎలాంటి భయానికి లోను కాకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎలాంటి విద్వేషాలకు పోకుండా ప్రజలందరూ ప్రశాంతంగా కలిసి మెలిసి ఉండాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. శాంతి భద్రత లను కాపాడే విషయంలో పోలీసులు మీకు ఎప్పుడు సహకరిస్తారని మీ గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని వాట్సాప్ గ్రూపులో విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యక్తిగతమైన దూషణలు పోస్ట్ చేయకూడదని ఆయన ఈ సందర్భంగా యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఎస్సై రాజేష్ పలువురు పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

# కొత్తకొండ బంకులో రంగు మారిన పెట్రోల్



**భీమదేవరపల్లి మార్చి27 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని వీరభద్ర ఫిల్లింగ్ స్టేషన్ వద్ద బుధవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఫిల్లింగ్ స్టేషన్ లో మధ్యాహ్నం ఓ యువకుడు తన స్కూటీలో పెట్రోల్ కొట్టించుకొని కొంత దూరం వెళ్ళగా స్కూటీ సమస్య తలెత్తిందని ఆరోపించారు. అది పెట్రోల్ వలనే జరిగిందంటూ తిరిగి వచ్చి పెట్రోల్ పంపు లో పనిచేస్తున్న వారిని ప్రశ్నించారు. పెట్రోల్ నీళ్ళు కలవడంతోనే బండి ఆగిపోతుందని నిర్వహకుల ఎదుట వాపోయారు. పెట్రోల్ పంపులో పనిచేస్తున్న వ్యక్తి కొంతసేపు పెట్రోల్ పంపు మూసివేసి ఈ విషయం తనకు తెలియదంటూ కావాలంటే తన యజమానితో మాట్లాడమని చెప్పాడు. కాసేపటికి అక్కడకు వచ్చిన నిర్వాహకులు పెట్రోల్ పంపులు ప్రభుత్వ నిబంధనల మేరకే ఇథనాయిల్ కలుస్తుందని దాని కారణంగానే పెట్రోల్ రంగు మారి ఉండవచ్చని తెలిపారు. పెట్రోల్ పంపులో వర్కర్లు సరైన సమాధానం చెప్పకపోవడంతో కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. కొంతమంది నిర్వాహకుల అనుచరులు పెట్రోల్ కొట్టించుకున్న యువకులతో వాగ్వాదం దిగి వారిని అక్కడ నుంచి పంపించారు.

# ఎన్నికల నియమావళి అమలులో ప్రజలు మీడియా సహకరించాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27 (నినాదం న్యూస్):** ఎన్నికల నియమావళి అమలులో ప్రజలు, మీడియా సహకరించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాత ఎస్పీ కార్యాలయంలో మీడియా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు గాను పోలీస్ శాఖ సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఇతర శాఖలతో కలుపుకొని సమన్వయంతో ముందుకు పోతున్నామని వివరించారు. నేటి వరకు రెండు కోట్ల రూపాయల విలువగల నగదు,బంగారం, వెండి ,సీజ్ చేశామని అన్ని రకాల అనుమతులు పత్రాలు చూపించిన వెంటనే నగదును రిలీజ్ చేస్తున్నామని పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచారం చేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మేక నాగేశ్వర రావు, ఏఆర్ ,అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి సూర్యాపేట డిఎస్పి రవి కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆర్ఐ, ఆర్ఎస్ఐలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పోరేటర్



**కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ విన్ ప్యాలెస్ లో ఆరిఫ్ ఏర్పాటు చేసిన పవిత్ర రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఉపవాస అనంతరం ముస్లిం సోదరులు తీసుకునే ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి విందు ఆరగించారు.

## బైకు అదుపుతప్పి ఇరువురికి తీవ్ర గాయాలు



**ఆళ్లపల్లి మార్చి 27 నినాదం న్యూస్:** మండల పరిధిలోని మర్కోడు గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి కిందపడడంతో ఇరువురికి త్రీవ గాయాలు అయ్యాయి వివరాల్లోకి వెళితే గుండాల మండలం నడిమిగూడెం గ్రామానికి చెందిన నవీన్, సురేష్ ఇప్పనపల్లి వారి బంధువుల శుభకార్యానికి వచ్చి మర్కోడు వైపు మరో శుభకార్యానికి వెళ్లి తిరిగి వెళుతున్న క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది

## విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయం
## -కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్



**కోదాడ,మార్చి 27 (నినాదం న్యూస్):** అంబే ద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ఉచితంగా ఇస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం కోదాడలో ఆస్క్ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్,టీఎస్ ఆర్ జె సి ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి దాస్, ఏఎస్ఐ కొంగ ర వెంకటేశ్వర్లు, పిడమర్తి వెంకటేశ్వర్లు, గంధం బుచ్చారావు, శౌరి వెంకటరత్నం, శ్రీనివాస్, మీసాల వెంకటరమణ, చెకూరు రమేష్ ,భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న ఆస్తిపన్ను బకాయిదారుల ఆస్తులు సీజ్

**మిర్యాలగూడ, మార్చి 27:- (నినాదం న్యూస్)** మిర్యాలగూడ పట్టణంలో ఆస్తిపన్ను బకాయిదారుల ఆస్తులను సీలు వేసే కార్యక్రమం మునిసిపల్ అధికారులు బుధవారం కూడ చేపట్టారు. పట్టణంలోని సాగర్ రోడ్డులో ఉన్న వివిసి ట్రాక్టర్స్ షాపుకు మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ ఆధ్వర్యంలో షాపులకు సీలు వేశారు. వివిసి ట్రాక్టర్స్ షాప్ సుమారు రూ8,90,451రూపాయలు కాగా రాష్ట్ర ప్రభుత్వం మార్చి 31వరకు వడ్డీ రాయితీ రూ. 1,12,915లు. రాయితీ మొత్తం తీసివేస్తే రూ. 7,77,536 చెల్లించే అవకాశం ఉన్న చెల్లించకపోవడంతో మొండికేయడంతో సీలు వేశామని మునిసిపల్ కమీషనర్ యూసుఫ్ తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ డి.కళ్యాణి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, రవి లున్నారు.



# అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన అంబాల ప్రభాకర్

**-ప్రభాకర్ ను అభినందించిన గురుకుల గురువులు.**
**-దేవేందర్ రెడ్డి, వీరేశం**




**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్):** గత నెల 8 నుండి 11 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ లలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) పాల్గొని హైమన్ త్రోలో తన ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం అందుకోగా బుధవారం కరీంనగర్ అలుగునూరు లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ (సిఓఈ) ప్రిన్సిపల్ దేవేందర్ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు వీరేశం లు ఆత్మీయంగా ఆహ్వానించి చిన్ననాటి శిష్యుడు ప్రభాకర్ (ప్రభు) మెడలో మెడల్స్ ను వేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ వీరేశంలో మాట్లాడుతూ ప్రభాకర్ ఐదో తరగతి నుండి మేడిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో చదివి నాటి నుండి నేటి వరకు చదువుతోపాటు క్రీడలు, కళల రంగాలలో తనదైన ప్రతిభను కనబరుస్తూ క్రమశిక్షణతో ఈ సమాజానికి ఆదర్శంగా నిలవడం గురుకుల గురువుగా గర్వపడుతున్నామని అన్నారు. ప్రభాకర్ ఉన్న మంచి పనులను యువకులు కాకుండా ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని పుట్టిన ఊరికి ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావాలని కోరారు. తైవాన్ దేశంలో జరిగే అంతర్జాతీయ క్రీడలలో పాల్గొని విజయం సాధించాలని అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పాలనలో హిందువులు బతికే పరిస్థితి లేదు

**-హిందువులపై దాడి చేయడమే మైనారిటీ డిక్లరేషనా?**
**-మహిళలు, గర్భిణీలని చూడకుండా దాడి చేసినా స్పందించరా**
**-దాడి చేసిన వాళ్లను వదిలి ఆత్మరక్షణ కోసం అడ్డుకున్న వాళ్లపై హత్యాయత్నం కేసు పెడతారా**
**-చెంగిచర్ల నిషేధిత ప్రాంతమా?బారికేడ్లు ఎందుకు పెట్టారు?**
**-స్టేట్ మెంట్ పేరుతో మహిళలను గుంజుకుపోయి కొడతారా?**
**-బాధితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిందే**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బండి సంజయ్**




**కరీంనగర్, మార్చి 27(నినాదం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పేర్కొన్న మైనారిటీ డిక్లరేషన్ అంటే హిందువులపై దాడులు చేయడమేనా మహిళలు, గర్భిణీలని చూడకుండా దాడి చేసిన వాళ్లంతా కాంగ్రెస్ దృష్టిలో లౌకిక వాదులా దాడులు చేసిన దుండుగలను వదిలేసి ఆత్మరక్షణ కోసం అడ్డుకున్న బాధితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయడమే లౌకికవాదమా అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈరోజు మధ్యాహ్నం మేడ్చల్ జిల్లాలోని చెంగిచర్ల విచ్చేసిన బండి సంజయ్ సంజయ్ అక్కడ పోలీసులు బారికేడ్లు విధించడంపై మండిపడ్డారు చెంగిచర్ల నిషేధిత ప్రాంతమా మనం పాకిస్తాన్ లో ఉన్నమా బంగ్లాదేశ్ లో ఉన్నామా బాధితులంతా పేదలు. తిండికి లేక అల్లాడుతున్నవాళ్లు. వాళ్లను ఆదుకోవడానికి వచ్చే వాళ్లను కూడా అడ్డుకుంటారా అంటూ ధ్వజమెత్తారు. చెంగిచర్లలో దాడులకు గురైన బాధితులను పరామర్శించేందుకు బండి సంజయ్ వస్తున్నారని తెలియడంతో వేలాది మంది బీజేపీ కార్యకర్తలు, హిందుత్వ వాదులు తరలివచ్చారు. జై శ్రీరాం నినాదాలు చేస్తూ బండి సంజయ్ తో కలిసి బాధితుల వద్దకు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు బారికేడ్లు అడ్డుగా పెట్టారు. దీంతో ఆగ్రహానికి గురైన కార్యకర్తలు బారికేడ్లను తోసేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పలువురు కార్యకర్తలకు, పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. తోపులాటలో బండి సంజయ్ పడిపోతుండగా కార్యకర్తలు పట్టుకున్నారు. అనంతరం పోలీసుల ఆంక్షల మధ్య కొద్దిమంది కార్యకర్తలతో కలిసి బండి సంజయ్ బాధితుల ఇండ్ల వద్దకు వెళ్లి పరామర్శించారు. దాడులకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బండి సంజయ్ బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే, చెంగిచర్లలో మొన్న జరిగిన సంఘటన అందరికీ తెలిసిందే. దురదృష్టం ఏమిటంటే ఇక్కడ జరిగిన వాస్తవాలను బయటకు వెళ్లకుండా పేద ప్రజలదే తప్పు అన్నట్లుగా పోలీసులు, కొందరు చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. నిజాం పాలనలో మహిళలను బట్టలిప్పి బతుకమ్మ ఆడించారు. కేసీఆర్ పాలనలో రజాకార్ల పాలనను చూపించారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ ఎమర్జెన్సీ సమయంలో ఇందిరమ్మ పాలన ఎట్లుందో ఇప్పుడూ అదే జరుగుతోంది. గర్భిణీ మహిళ మేం మా ఇంటి వద్ద ఉంటే మీ స్టేట్ మెంట్ తీసుకోవాలంటూ బలవంతంగా పోలీసులు మమ్ముల్ని సంతకాలు చేయించుకోవాలని చూశారు. మేం సంతకాలు పెట్టకపోతే మమ్ముల్ని బలవంతంగా పోలీస్ వాహనంలోకి ఎక్కించుకుని గర్భిణీ అని కూడా చూడ కుండా నన్ను స్టేషన్ లో కూర్చోబె ట్టారు. విచక్షణారహితంగా కొట్టారు.

# ట్రైబల్ సంక్షేమ గురుకులాలలో సీట్ల భర్తీకి ఆహ్వానం

**జగిత్యాల, మార్చి 27(నినాదం న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ, ట్రైబల్ సంక్షేమ గురుకులాల సంస్థ విద్యాలయాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీఎస్ డబ్ల్యూఆర్ ఈఐఎస్ జగిత్యాల జిల్లా సమన్వయాధికారి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విద్యాలయాల్లో ఉత్తమ విద్యతో పాటు బ్రైటర్ మైండ్స్ కు, చదువులో వెనకబడినవారికి వేరు వేరుగా ప్రత్యేక శిక్షణ నివ్వడమే కాకుండా ఆర్టు, మ్యూజిక్, క్రీడలు, కెరీర్ గైడెన్స్ నైపుణ్యం గుర్తించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను తలదన్నే రీతిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడుతూ గురుకుల విద్యనందిస్తున్న పాఠశాలల్లో చేర్పించి మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు దోహదం చేయాలని శ్రీ పి. వెంకటేశ్వరరావు కోరారు. పై పెచ్చు ఇక్కడ మంచి పోషకాహారంతో పాటు అన్నీ ఉచితం అని డి సి ఒ తెలిపారు. అల్లునూర్ లోని సీవోఈ లో 9వ తరగతిలోకి మాత్రమే రెగ్యులర్ అడ్మిషన్లు ఉన్నట్లు తెలిపారు. వివరాలకు వెబ్ సైట్ www.tswreis.ac.in లో చూడాలని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21న ఉంటుం దని జిల్లా సమన్వయాధికారి వెల్లడించారు.

# పొలాల్లో పంట నీరు లేక రైతుల కంట్లో నీరు కారుతుంది



**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎండిన పంట పొలాలను చూసి రైతుల కంట నీరు కారుతుందని అయిన కూడా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని హుజురాబాద్ శాసనసభ్యులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగానే వీణవంక మండలంలో ని పలు గ్రామాలలో పలు శు భకార్యాలకు హాజరై వీణవంకలో కార్యకర్తలు రైతులతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుల్లో నీరు కూడా లేకుండా పోయిందని రైతుల పొలాల్లో నీరు లేక వారి కంట్లో నీరు కారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు రైతుల కంట్లో చిరునవ్వు తప్ప ఎలాంటి బాధలు లేవని రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారికి రైతుబంధు రైతు బీమా ఇలాంటివి ఇచ్చాడని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో రైతు సంతోషంగా ఉన్నాడని తెలంగాణలో వీడు లేకుండా పచ్చని పంట కులాలు ఎక్కడ చూసినా కనబడేవి అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటమే తప్ప అభివృద్ధి ఏమీ లేదని ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మంచి గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మార్చి 17 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో బుధవారం జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కమలాపూర్ మండలానికి చెందిన వైనాల సాంబయ్య కూతురు వివాహానికి హాజరై కొత్తజంటకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట దినేష్ సోదరి వివాహంతో పాటు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులైన ములుగు రవీందర్, ఇప్పల సమ్మయ్య, పులి రమేష్, పరకాల సమ్మయ్య గౌడ్, తాటికొండ వైకుంఠ చారి, గాజుల పోచయ్య, భద్రయ్యల కూతుళ్ళ వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ హుజురాబాద్ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డిలతో పాటు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఓటమే విజయానికి తొలి మెట్టుగా మొదలైన రాజకీయ ప్రస్థానం

- మడమ తిప్పని పట్టుదల, అజాత శత్రువు గా , అందరి వాడుగా ప్రసిద్ధి
- ఎమ్మెల్యేగా మానుకోట అభివృద్ధికి బాటలు
- కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడంలో కీలక భూమిక
- సీఎం ముఖ్య సలహాదారుడిగా మరింత పెరిగిన బాధ్యత
- కేసముద్రం మండలానికి దక్కిన అరుదైన గౌరవం

**సౌమ్యుడు.. మృధుస్వభావి.. స్నేహశీలి.. సున్నితమనస్కుడు.. ఎవరినీ నొప్పించని తత్వం ఆయన సొంతం... ఓటమితో మొదలైన ఆయన రాజకీయ జీవితం ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ లో ముఖ్య భూమిక పోషించే స్థాయికి ఎదిగేలా చేసింది. ఆయన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశారు. ఒకానొక దశలో ఆయన రాజకీయ జీవితం ముగిసిందని ప్రచారం జరిగింది. కానీ, ఏనాడూ ఆందోళన చెందలేదు. ఆవేశపడ లేదు. పడి లేచిన కెరటంలా రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు ఆయనే వేం నరేందర్ రెడ్డి, ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సలహా దారుడిగా పనిచేస్తున్నారు. ఆయన కుటుంబ, రాజకీయ నేపథ్యం, ప్రజలకు చేసిన సేవ కార్యక్రమాలపై ' నినాదం' స్పెషల్ స్టోరీ మీకోసం..**

కేసముద్రం, మార్చ్ 27, (నినాదం న్యూస్) వేం నరేందర్ రెడ్డి.. ఇప్పుడు ఆ పేరుకు ప్రత్యేక పరిచయం అవసరం లేదు, కేసముద్రం మండలము అర్పణపల్లి గ్రామం లో జన్మించిన రైతు బిడ్డ రాష్ట్రానికే దిక్సూచి అంటే, తను పడిన కష్టం, అంకుటిత దీక్ష, మడమ తిప్పని మనస్తత్వం అన్ని కలిసి తనని రాష్ట్రం లో గొప్ప నాయకుణ్ణి చేశాయి.

**వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని...**
తెలంగాణ ఉద్యమంలోనూ వేం నరేం దర్రెడ్డి కుటుంబం కీలక భూమిక పోషించింది. రజాకార్ల దురాగాతాలకు ఎదురొడ్డి పోరాడిన వేం పుల్లారెడ్డి (నరేందర్ రెడ్డి తాత) వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న నరేందర్ రెడ్డి ఆదినుంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్నారు. ఆయన కుటుంబ మంతా రాజకీయ మయమే. గూడూరు మండలం తీగలవేణి కి చెందిన పుల్లారెడ్డి నవాబుల కాలంలో రజాకార్ల దోపిడీకి వ్యతి రేకంగా పోరాటాలు నడిపిన చరిత్ర ఉంది. కేసముద్రం మండలం అర్పనపల్లిలో కూడా ఆస్తులు సంపాదించుకుని అక్కడే స్థిరపడ్డారు. ఆయన కుమారుడే వేం చెన్నకృష్ణారెడ్డి. ఈయనే నరేందర్ రెడ్డి తండ్రి, తన పద హారేళ్ల వయస్సులోనే రజాకార్ల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించి, తీగలవేణి నుంచి అర్ప నపల్లికి వచ్చి కొద్దికాలం పాటు రజాకార్ల నిర్బంధంతో అజ్ఞాతంలో గడిపిన వ్యక్తి కృష్ణ రెడ్డి, గ్రామ పెద్దగా వ్యవహరిస్తూ గూడూరు, కేసముద్రం, నెక్కొండ మండలాల్లోని దాదాపు 50 గ్రామాల్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా.. తానే ఆదుకున్నారు. అంతేకాదు... నాయక్పల్లి, తీగలవేణి, అర్పనపల్లి గ్రామాలు కలిపి ఒకే గ్రామపంచాయతీ కింద ఉన్నప్పుడు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై దాదాపు 20 ఏళ్లు ప్రాతినిధ్యం వహించారు. ఇక్కడి వ్యవసాయాన్ని నమ్ముకుని పనిచేసిన ఆయనకు ఇద్దరు కుమారులు సంతానం.పెద్ద కుమారుడు వేం పురుషోత్తం రెడ్డి, చిన్న కుమా రుడే వేం నరేందర్ రెడ్డి. ఈ యన తన సోదరుడైన దివంగత వేం పురుషోత్తం రెడ్డి మొదట్నుంచి నరేందర్రెడ్డితో కలిసి రాజకీయాల్లో పనిచేశారు.



**క్రమశిక్షణ గల కార్యకర్తలు... అన్నదమ్ములు..**
వేం సోదరులు 1977 నుంచి జనతా పార్టీలో ఉంటూ పూర్తిస్థాయి రాజ కీయాల్లో కొనసా గారు. 1983 తెలుగుదేశం ఆవిర్భావంతో ఇరువురు టీడీపీలో చేరారు. క్రమశిక్షణ గల కార్యకర్తలుగా గుర్తింపు తెచ్చుకు న్నారు. వేం నరేందర్ రెడ్డి కళాశాలలో గ్రాడ్యు యేషన్ చేస్తున్న కాలంలోనే సెక్రటరీగా విద్యార్థి సంఘ నేతగా పని చేశారు. కేసముద్రంలో రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేసి దాదాపు 15ఏళ్ల పాటు అనేక సేవా కార్యక్రమాల్లో చేపట్టారు.

**కాంగ్రెస్ లో క్రియాశీలకం..**
ఆయన 26 జూన్ 2021 లో తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమి తుడయ్యాడు. ఆయన ను 2023 తెలంగాణ శాసన సభ ఎన్నికల ప్రచార కమిటీ, ప్లానింగ్ కమిటీ కన్వీనర్ గా కాంగ్రెస్ పార్టీ నియమిం చింది. వేం నరేందర్ రెడ్డిని 2024 జనవరి 20న తెలం గాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారాల ప్రధాన సలహాదారుగా నియమించడంతో ఆయన బాధ్యత మరింత పెరి గింది.

**రాజకీయ రంగ ప్రవేశం..**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలో 1960లో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం స్థానికంగానే సాగింది. అనంతరం వరంగల్ సీకేఎం కాలేజీలో బీఏ పూర్తి చేశారు. 2001లో నల్లబెల్లి జడ్పీటీసీగా బరిలో నిలిచి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. కానీ, అప్పటి పరిస్థితుల నేపథ్యంలో ఓడిపోయారు. అనంతరం వేం నరేందర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి 2004లో మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మహబూబాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో జరిగిన ఎన్నికల్లో ఎస్టీక్ రిజర్వ్ అయ్యింది. దీంతో 2010లో పశ్చిమ వరంగల్ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. వేం నరేందర్ రెడ్డి 2015లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటా స్థాయికి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు. 2015లో ఓటుకు నోటు కేసు తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆయన 29 అక్టోబర్ 2017లో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన 26 జూన్ 2021లో తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితుడయ్యారు. ఆయనను 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచార కమిటీ, ప్లానింగ్ కమిటీ కన్వీనర్ గా కాంగ్రెస్ పార్టీ నియమించింది. సీఎం అనుముల రేవంత్ రెడ్డితో పదహారేళ్ల స్నేహబంధంతో వేంనరేందర్ డ్డికి కాంగ్రెస్ సర్కార్లో సముచిత స్థానం లభించింది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడిగా వేం ను నియమించింది.

**స్నేహానికి ప్రతీక రేవంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి 2004 నుంచి ఇద్దరు స్నేహితులు..**
వేం నరేందర్ రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి 2004 నుంచి ఇద్దరు మంచి స్నేహితులు 2004 లో వేం నరేందర్ రెడ్డి మహబూ బాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. రేవంత్ రెడ్డి జడ్పీటీసీ గా, స్థానిక సంస్థ ఎమ్మెల్సీ గా, 2009లో ఎమ్మెల్యే గెలిచారు. యువ నాయకత్వం కావడంతో అప్పటి నుంచి స్నేహ బంధం మరింత చిగు రించింది. అప్పటి నుంచి ఏ కష్టమొచ్చినా... ఇద్దరు కలిసే ఉన్నారు. ఏ విషయమైనా పరస్ప రం చర్చించుకునేవారు. స్థానిక నాయకుడు కా వటం తో వేం పైన ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నరేందర్ రెడ్డి భవిష్యత్తులో ఇం కా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వేడు కుంటూ **-వేల్పుల రేవంత్ యాదవ్, నినాదం .**

## బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీగా శనిగరపు రాజు

**పరకాల మార్చి 27 (నినాదం న్యూస్) :**
నడికుడ మండలం, నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు రాజు ను వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ గా బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు,తెలంగాణ బహుజన సిద్ధాంత కర్త మంద ప్రభాకర్ నియమించడం జరిగింది .ఈసందర్భంగా శనిగరపు రాజు మాట్లాడుతూ పార్లమెంట్ బాధ్యతను స్వీకరిస్తూ రాష్ట్ర అధ్యక్షులు నామీద నమ్మకం తో పార్లమెంట్ బాధ్యతను ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలుపు దిశగా తీసుకెళ్తా, ఈ బహుజన రాజ్యాధికార పోరాటంలో తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బహెన్ జీ కుమారీ మాయావతి నాయకత్వంలో భారత రాజ్యాంగ రక్షణ పోరాటంలో భాగస్వామ్యమవుతున్నందుకు గర్వపడుతున్నానన్నారు.తన నియామకానికి



సహకరించి, వెన్నంటి ఉండి బలపరిచిన రాష్ట్ర,జిల్లా,అసెంబ్లీ నాయకులకు, ప్రతి ఒక్క కార్యకర్తకు పేరు పేరునా శనిగరపు రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

## జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసి బిడ్డ దశదిన కర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 27 నినాదం న్యూస్ :**
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డ కు చెందిన నిరుపేద ఆదివాసి బిడ్డ ఇటీవల మరణించగా 11వ రోజు దినకర్మ కూడా చేయించలేని వారి నిరుపేద పరిస్థితి తెలుసుకొని వారికి ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు బుధవారం రోజున జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి సొంత ఖర్చులతో ఆ ఆదివాసి బిడ్డకు 11వ రోజు దినకర్మ చేయించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు అలాగే వారి పిల్లలకు వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చినా వారి కుటుంబానికి సొంత అన్నలాగా అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషణ యూత్ ఇన్చార్జ్ చింతకింది, ప్రచార కార్యదర్శి, పిడుగు ఓదెల్, గణపతి తదితర సభ్యులు పాల్గొన్నారు

## పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం, మార్చి 27 నినాదం న్యూస్ :**
హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో కాటారం మండలం విలాసాగర్ గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అందె సత్యనారాయణ భార్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబసభ్యులని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.